


Dr.PRK

# పవర్

పోరాడితే పోయెదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 358 | మంగళవారం 6 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

### చౌలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ డిమాండ్

**(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)**

దళిత సామాజిక వర్గానికి చెందిన అంబేద్కర్ వాది, ప్రముఖ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని చౌలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గ్రామ ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి అనిల్ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.



సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం గళం వినిపించే డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా, దళిత సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా డాక్టర్ రామకృష్ణ వైపు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ఆయనను పరిగణించాలని చౌలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వానికి గట్టిగా విజ్ఞప్తి చేశారు.



### ఓటుకు నోటు కేసు...

# సుప్రీంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# సింగరేణి ఉద్యోగులకు దసరా బోనస్

### ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 బోనస్

### సింగరేణి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్, పవర్ న్యూస్**

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో,




తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్ రెడ్డి తెలియజేశారు.




# అక్రిడిటేషన్‌పై కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతి

### అర్హులైన ప్రతి విలేకరికి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్

**మహబూబ్‌నగర్, పవర్ న్యూస్**

అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి విలేకరికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. అర్హత కలిగినప్పటికీ పలువురు విలేకరులకు ఇప్పటికీ అక్రిడిటేషన్ కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జర్నలిస్టుల ప్రతినిధులు కలెక్టర్ కుష్బూ గుప్తాను కలిసి వినతిపత్రం సమర్పించారు. అర్హత ఉన్న జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు వృత్తిపరంగా అక్రిడిటేషన్ కార్డు ఎంతో కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక సమావేశాలు, ప్రజా సమస్యలపై వార్తా సేకరణలో ఇది ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం తక్షణమే అక్రిడిటేషన్ ఐడీ కార్డులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొని అక్రిడిటేషన్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు.

# భూగర్భజల నాణ్యతపై అప్రమత్తత అవసరం: జలమండలి

**ఇటీవల వీడియో/సర్వేలో పరీక్షించినవి భూగర్భజల నమూనాలే..**

**జలమండలి సరఫరా చేసే శుద్ధి చేసిన నల్లా నీరు కాదు**

**ప్రాంతాన్నిబట్టి మారుతున్న భూగర్భజల నాణ్యత..లి తాగేముందు పరీక్షించుకోవాలిలి**

**రోజుకు సుమారు 560 ఎం జి డి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్న జలమండలిలి**

**రోజూ సుమారు 5,500 నమూనాల పరీక్షలు..**
**వనరు నుంచి వినియోగదారుడి నల్లా వరకు నిరంతర నిఘా**

**మూడు దశల్లో క్లోరినేషన్.. టెయిల్ ఎండ్ వరకు అవశేష క్లోరిన్ ఉండేలా చర్యలు**

**'నాణ్యత' యాప్‌తో రియల్‌టైమ్ పర్యవేక్షణ**

**కలుషిత సమస్యలు, లీకేజీల గుర్తింపునకు జిఐఎస్ టెక్నాలజీ.. అన్ని జోన్లలో 10 ప్రత్యేక బృందాలు**



**హైదరాబాద్, పవర్ న్యూస్**

నగరంలో తాగునీటి నాణ్యతకు సంబంధించి ఇటీవల ప్రచారంలోకి వచ్చిన ఒక వీడియో/సర్వేలో పరీక్షించిన నీటి నమూనాలు భూగర్భజల వనరులకు సంబంధించినవేనని, అవి జలమండలి శుద్ధి చేసి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి నమూనాలు కావని జలమండలి స్పష్టం చేసింది. భూగర్భజలాలపై నిర్వహించిన పరీక్షల ఫలితాలను జలమండలి సరఫరా చేసే శుద్ధి చేసిన తాగునీటికి అన్వయించడం సరికాదని పేర్కొంది. భూగర్భజల నాణ్యత ప్రాంతాన్నిబట్టి మారుతూ ఉంటుంది. సహజ భౌగోళిక పరిస్థితులు, స్థానిక పరిసరాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో టిడిఎస్, హార్డ్‌నెస్, ఫ్లోరైడ్, నైట్రేట్ తదితర పారామీటర్లు తాగునీటికి నిర్దేశించిన ప్రమాణాలకు భిన్నంగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల బోరు నీరు లేదా ఇతర భూగర్భజలాలను తాగునీటిగా వినియోగించే ముందు వాటి

..మిగతా 2లో



### ఎల్ నినో ఎఫెక్ట్...

# సాగునీరు--విద్యుత్ కొరతతో ఎండిపోయిన వరి పంట

**ఎకరానికి ఎకరమూ నష్టపోయి పశువుల మేతగా మార్చిన రైతు**

**రైతులను వెంటనే ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం, వ్యవసాయ శాఖకు విజ్ఞప్తి**

**గద్వాల, పవర్ న్యూస్**

కేటిదొడ్డి మండలంలోని కొండాపురం గ్రామంలో వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ కోతలు మరియు సాగునీటి అవాంతరాల వల్ల వరి పంట ఎండిపోయి రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. కొండాపురం గ్రామానికి చెందిన ,రైతులు తమ వందల ఎకరాల పొలంలో అప్పులు చేసి వరి సాగు చేపట్టారు. అయితే, ఎల్ నినో ప్రభావంతో భానుడి ప్రతాపానికి, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక భూగర్భ జలాలు అట్టడుగుకు చేరుకున్నాయి. దీనికితోడు ర్యాలంపాడు రిజర్వాయర్ పరిధిలోని 104 ప్యాకేజీ కాలువకు (డి-9) వారబందీ విధానంలో నీరు అందించడం, అరకొర విద్యుత్ సరఫరా వల్ల పంటకు సకాలంలో సాగునీరు అందలేదు. ఫలితంగా, చేతికి రావలసిన వరి పంట ఎండిపోవడంతో వేరే దారి లేక సదరు రైతు పంటను పశువుల మేతకు వదిలేశారు. ఇప్పటివరకు ఎకరాకు దాదాపు 30 వేల పెట్టుబడి పెట్టానని, సాగు నీరు అందక కళ్లముందే పంట ఎండిపోతుంటే కన్నీటి పర్యంతమయ్యానని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి కూడా వెనక్కి రాని పరిస్థితి ఏర్పడటంతో అప్పుల భారం పెరిగి కుటుంబ పోషణ తీవ్ర భారంగా మారిందని వాపోయారు.

# విజయ డైరీ పాల ఉత్పత్తుల కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)



తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ విజయ డైరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను సోమవారం హనుమకొండ జిల్లాలో ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పేయి గారు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కేంద్రాలను ప్రారంభించారు.

హనుమకొండ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, అలాగే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజయ డైరీ పాల ఉత్పత్తుల కేంద్రాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తుల కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను వారు పరిశీలించారు.

ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన పాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడంలో విజయ డైరీ కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ప్రజలకు, ముఖ్యంగా బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి సహాయకులు, సిబ్బందికి విజయ డైరీ ఉత్పత్తులు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో నాణ్యమైన పాల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, వినియోగదారులకు సౌకర్యవంతమైన ప్రదేశాల్లో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా విజయ డైరీ ఉత్పత్తులకు మరింత ఆదరణ లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా విజయ డైరీ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో ఇటువంటి కేంద్రాల ఏర్పాటు ద్వారా నాణ్యమైన పాల ఉత్పత్తులను సులభంగా పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి విజయ డైరీ సిబ్బందితో మాట్లాడి కేంద్రంలో అందుబాటులో ఉన్న పాల ఉత్పత్తులు, వాటి విక్రయ విధానం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందేలా తగిన ప్రమాణాలను పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, నాయకులు తోట పవన్, నలుబోల సతీష్, విజయ డైరీ ఐణ ధనరాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

ఏఐసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా హనుమకొండ కలెక్టరేట్ వరకు చేరుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం వారు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు తలెత్తేలా వ్యవహరించే ఎలాంటి చర్యలనైనా తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల వ్యవస్థపై వచ్చిన ఆరోపణలు, అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల్లో మార్పులు, ఓట్ల తొలగింపు, ఓటు హక్కుకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అనుమానాలు లేకుండా పారదర్శకమైన విధానం ఉండాలని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల ఓటు హక్కుపై దాడి జరిగితే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.



వరంగల్ ఎప్పుడూ ప్రజా ఉద్యమాలకు, చైతన్య కార్యక్రమాలకు ముందుంటుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కుసూరు పాషా, సంఘ వెంకట్రాజం, ఖఖణూ చైర్మన్ గుండు సుధారాణి, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇండియా కూటమి నాయకులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, టీజేసీ అధ్యక్షులు జిల్లా రాజేంద్రప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దుద్దిల శ్రీనివాస్ బాబు, ఈవీ శ్రీనివాసరావు, బత్తిని శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, యువజన విభాగం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల, మత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుమాముల గ్రామంలో జడ్పీ వెంకన్న (సామ్యూల్) మృతి పట్ల ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

హనుమకొండ పరిధిలోని ఏనుమాముల గ్రామానికి చెందిన జడ్పీ వెంకన్న (అలియాస్ సామ్యూల్) ప్రభుయందు నిద్రించినట్లు (మృతి చెందినట్లు) తెలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, డివిజన్ మాజీ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, ఏనుమాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సౌరం జయకర్, డివిజన్ ముఖ్య నేతలు సౌరం చిన్ని, సౌరం సుభాష్, టోనీ, అభిషేకం, ఆనందం, నిరంజన్, కుంభం శివ పటేల్, సౌరం మాణిక్యం, పురాణం రవి, సోషల్ మీడియా వారియర్ గంధం సారంగపాణి, సౌరం ప్రభాకర్ తదితర నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.






# ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపుమేరకు సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ డీసీసీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి సంయుక్తంగా నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ భారీ నిరసన ప్రదర్శన కొనసాగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి, హుజూరాబాద్ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్ తదితర ఇండియా కూటమి నాయకులతో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తోందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఈవీఎంలపై ప్రజల్లో అనుమానాలు కలిగే పరిస్థితులు ఎందుకు వస్తున్నాయో ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



(ఆత్మకూర్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ (మీజ) ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో ముమ్మరంగా నిర్వహించారు. పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు, కొత్తగట్టు, మల్కపేట గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ సమన్వయ కమిటీ సభ్యులు పర్యటించారు.

ఈ పర్యటనలో బీఆర్ఎస్ ఇన్చార్జ్ సమన్వయ కమిటీ సభ్యులు సావురే రాజేశ్వర్ రావు, యూత్ ఇన్చార్జ్ కలకోట్ల రాజేష్, నత్తి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ ఇన్చార్జిలు, నాయకులు మరియు కార్యకర్తలు అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రులను కలిశారు, ఓటర్ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు అఖిలపక్షాలు ఐక్యంగా ఉద్యమించాలి

**దామెరలో పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన సదస్సు: మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

(దామెర - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)



వరంగల్ -- ఖమ్మం -- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై దామెర మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలకు ఓటరు నమోదు ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదులో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ దామెర మండల అధ్యక్షులు గండు రామకృష్ణ (రాము), మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ జాకిర్ అలీ, సమన్వయ కమిటీ సభ్యులు పోలేం కృపాకర్ రెడ్డి, దామెరుప్పుల శంకర్, గరిగే కృష్ణమూర్తి, నేరెళ్ల కమలాకర్, పున్నం సంపత్, దాడి మల్లయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, సర్పంచ్‌ల ఫోరమ్ దామెర మండల అధ్యక్షులు దుబాసి నవీన్, సర్పంచ్‌లు వడ్డెపెల్లి చందు, పెండ్లి రాజు, తోట రజిత శ్రీనివాస్, దాడి వసంత రమేష్ పాల్గొన్నారు.

అలాగే పట్టభద్రుల ఇన్చార్జీలు జన్ను సాంబయ్య, సోనబోయిన కిరణ్, గజ్జి సుధాకర్, దుబాసి అనిల్, పురాణం వివేక్, కునాటి రామకృష్ణ రెడ్డి, దండు రాజు, ఫిండ్ల శ్రీనివాస్, ఆకునూరి శరత్, దామెర గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తిని రాజు, యూత్ నాయకులు మెరుగు సంతోష్, సోనబోయిన కిషోర్, గండు దీవాకర్, కొత్త భాస్కర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించాలి

**ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

(ములుగు - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)




దరఖాస్తుల పరిష్కారంలో ఏ దశలోనూ నిర్లక్ష్యం వహించవద్దని, తీసుకున్న చర్యలు, అర్జీల పరిష్కార స్థితిని ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు స్పష్టం చేశారు. సోమవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్, సంపత్ రావులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు దరఖాస్తులను అందజేసి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో మూడు దశల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆయా స్థాయిల్లో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి, ప్రజా దర్బార్, గిరిజన దర్బార్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు, ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలని సూచించారు.

ఫిర్యాదులో పేర్కొన్న సమస్య ఏమిటి, అది ఎందుకు ఉత్పన్నమైంది, పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలేమిటి అనే అంశాలను స్పష్టంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం సాధ్యమా, సాధ్యం కాకపోతే అందుకు గల కారణాలేమిటి అనే వివరాలను కూడా ఫిర్యాదుదారులకు తెలియజేయాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతతో స్పందించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార స్థితిని సంబంధిత అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పరిష్కారం కావాల్సిన అంశాలపై సమీక్షించి, సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

నూతన సమీకృత కలెక్టరేట్‌లో ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయాలను వెంటనే ప్రారంభించి, పరిపాలనా కార్యకలాపాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలన్నీ తమ కార్యాలయాలను నూతన సమీకృత కలెక్టరేట్‌కు తరలించి, ప్రజలకు సేవలు అందించాలని స్పష్టం చేశారు.

కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 1, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగాలకు సంబంధించి 9, ఇతర శాఖలకు సంబంధించి 4 చొప్పున మొత్తం 24 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో వారాహి లక్ష్మి సిల్క్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)



హనుమకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి లక్ష్మి సిల్క్స్ వస్త్ర దుకాణాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వారాహి లక్ష్మి సిల్క్స్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ వ్యాపారంలో మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఈవీ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, యువజన నాయకులు తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.



భారతీయ జనతా యువ మోర్చా
హనుమకొండ
BHARATIYA JANATA YUVA MORCHA
HANUMAKONDA

Date: 05/10/2026

BJYM HANUMAKONDA DISTRICT COMMITEE

HAS INSTRUCTED BY SHRI KUNDE GANESH BJYM STATE PRESIDENT ,SHRI KOLANU SANTHOSH REDDY BJP HANUMKONDA DISTRICT PRESIDENT

THE YUVA MORCHA COMMITTEE HAS BEEN ANNOUNCED

| | | | |
|---|---|---|---|
| 1. | Kolanupaka Revan Sidhu | District Vice President | 9182729580 |
| 2. | Sambaraju Mahesh | District Vice President | 7331111201 |
| 3. | Nallapu Shiva | District Vice President | 6300950923 |
| 4. | Derangula Ganesh | District Vice President | 8179398886 |
| 5. | Kandula Ravivarma | District Vice President | 6303081301 |
| 6. | Maddela Kathik | District Vice President | 7396915101 |
| 7. | Machaboina Kranthi Yadav | District Vice President | 8712342290 |
| 8. | Poreddy Pradeep Reddy | District General Secretary | 9676747317 |
| 9. | Jakkula Parmod | District General Secretary | 9491420420 |
| 10. | Bosu Rajesh | District Secretary | 9515914650 |
| 11. | Gaddam Bharath | District Secretary | 8801310531 |
| 12. | Gattu Prashanth | District Secretary | 8466068285 |
| 13. | Iraboina Rana Yadav | District Secretary | 8801660010 |
| 14. | Milagani Pranay | District Secretary | 8686860560 |
| 15. | Thadishetti Rahul | District Secretary | 9515205194 |
| 16. | Narahari Indrasenareddy | District Spokesperson | 8919804297 |
| 17. | Avanaganti Sathish | District Spokesperson | 8886859391 |
| 18. | Bathula Sumanth | District Spokesperson | 7702426200 |
| 19. | Kakku Raju | District Spokesperson | 9618994768 |
| 20. | Kandula Shivaraj | District Spokesperson | 9440297713 |
| 21. | Sriramoju Praveen kumar | District Spokesperson | 9603747829 |
| 22. | Ambati Mahesh | Treasurer | 9515179413 |

(PUNNAM VENU)
DISTRICT PRESIDENT
BJYM HANUMAKONDA

Off: # 1-9-1354/10/A/1,Deendayal Nagar, Hunter Road, Hanumakonda City & Dist -506001

# భారతీయ జనతా యువ మోర్చా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ప్రకటన

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

భారతీయ జనతా యువ మోర్చా (దీజేవీ) హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. దీజేవీ రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్, దీజేవీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రకటించిన దీజేవీ హనుమకొండ జిల్లా నూతన కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఉపాధ్యక్షులుగా కొలనుపాక రేవన్ సిధూ, సాంబరాజు మహేష్, నల్లాపు శివ, దేరంగుల గణేష్, కందుల రవివర్మ, మద్దెల కార్తీక్, మచబోయిన క్రాంతి యాదవ్ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా జనరల్ సెక్రటరీలుగా పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, జాక్కుల ప్రమోద్ బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా బొసు రాజేష్, గద్దె భరత్, గట్టు ప్రశాంత్, ఇరబోయిన రాణా యాదవ్, మిలగని ప్రణయ్, తాడిశెట్టి రాహుల్ ఎంపికయ్యారు. అధికార ప్రతినిధులుగా నరహరి ఇంద్రసేనారెడ్డి, అవనగంటి సతీష్, బూతుల సుమంత్, కాక్కు రాజు, కందుల శివరాజ్, శ్రీరామోజు ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. కోశాధికారిగా అంబటి మహేష్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. నూతనంగా ఎన్నికైన బాధ్యులు పార్టీ బలోపేతానికి, యువతను సమాయత్తం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

(నడికుడ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. నడికుడ మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలమేంటో నిరూపించేలా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడాన్ని పార్టీ శ్రేణులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు, పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై పట్టభద్రులకు వాస్తవాలను వివరించాలని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తుచేస్తూ క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ప్రతి పట్టభద్రుడితో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఓటరు నమోదు నుంచి ఎన్నికల తుది వరకు ప్రతి దశలో సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన విజయం సాధించగలమని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని, నాయకులు, కార్యకర్తలు బాధ్యతలు పంచుకుని పనిచేయాలని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి

## ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

ఏఐసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా హనుమకొండ కలెక్టరేట్ వరకు చేరుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం వారు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు తలెత్తేలా వ్యవహరించే ఎలాంటి చర్యలనైనా తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల వ్యవస్థపై వచ్చిన ఆరోపణలు, అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల



ముందుంచాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల్లో మార్పులు, ఓట్ల తొలగింపు, ఓటు హక్కుకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అనుమానాలు లేకుండా పారదర్శకమైన విధానం ఉండాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల ఓటు హక్కుపై దాడి జరిగితే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వరంగల్ ఎప్పుడూ ప్రజా ఉద్యమాలకు, చైతన్య కార్యక్రమాలకు ముందుంటుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కుసూరు పాషా, సంఘ వెంకట్రాజం, ఖఖణూ చైర్మన్ గుండు సుధారాణి, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇండియా కూటమి నాయకులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, టీజేసీ అధ్యక్షులు జిల్లా రాజేంద్రప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దుద్దిల శ్రీనివాస్ బాబు, ఈవీ శ్రీనివాసరావు, బత్తిని శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, యువజన విభాగం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల, మత సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

(వరంగల్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

మహిళలు, ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో రూపొందించిన "అభయ--మై ట్యాక్సీ సేఫ్" యాప్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ప్రారంభించారు. ఆటోలు, క్యాబ్‌లు, ట్యాక్సీ వాహనాల్లో ప్రయాణించే వారికి భద్రతపై నమ్మకాన్ని కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో భద్రతా సదుపాయాలను వినియోగించుకునేలా ఈ యాప్ ద్వారా అవగాహన కల్పించనున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. "ప్రయాణికుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం, అదే సమయంలో ప్రతి పౌరుడి బాధ్యత కూడా" అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రయాణికులు "అభయ--మై ట్యాక్సీ సేఫ్" స్టిక్కర్లు ఉన్న ట్యాక్సీ వాహనాల్లోనే ప్రయాణించేలా నమ్మకాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆటో, క్యాబ్ మరియు ట్యాక్సీ డ్రైవర్ "అభయ--మై ట్యాక్సీ సేఫ్" స్టిక్కర్‌ను తప్పనిసరిగా వాహనంపై ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆటో, క్యాబ్ యజమానులు తమ వాహన వివరాలను యాప్‌లో నమోదు చేసుకుని, సమీపంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి స్టిక్కర్లను పొందాలని తెలిపారు. వాహనంపై స్టిక్కర్ కనిపించడం ద్వారా ప్రయాణికుల్లో భద్రతపై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు. ట్యాక్సీ వాహనాల్లో ప్రయాణించే మహిళలు, ఇతర ప్రయాణికులు కూడా "అభయ--మై ట్యాక్సీ సేఫ్" యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




కార్యక్రమంలో భాగంగా ట్యాక్సీ డ్రైవర్లకు యాప్ వినియోగ విధానం, ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. వాహనాలపై ఏర్పాటు చేసే స్టిక్కర్ల ద్వారా ప్రయాణికులకు యాప్‌పై అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న భద్రతా సదుపాయాలను వినియోగించుకునేలా ప్రోత్సహించనున్నారు. అలాగే పోలీసు కళాబృందం నాటక ప్రదర్శన ద్వారా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సుజాత, వెంకన్న, ట్రాఫిక్ సిబ్బంది, ట్యాక్సీ డ్రైవర్లు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్

(ఆత్మకూర్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

ఓట్ల అక్రమాలకు పాల్పడుతున్న ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ రాజీనామా చేయాలని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో హనుమకొండ జిల్లా సేవాదల్ అధ్యక్షుడు బొచ్చు చందర్‌తో పాటు ఆయన పాల్గొని దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లోకి తీసుకుని ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థను కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ఉద్యమించాలని రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల్ల కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పల్లె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.






## కుడా పరిధిలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని కుడా అధ్యక్షురాలు గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కుడా కార్యాలయంలో తన గదిలో ఇంజనీరింగ్ మరియు ఉద్యానవన అధికారులతో గుండు సుధారాణి అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరంగల్‌లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన శ్రీ భద్రకాళి దేవాలయం మాడ వీధులు, అంతర్గత రింగ్ రోడ్డు పనులు, వరంగల్ బస్ స్టేషన్ మరియు పచ్చదనం పనులను ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో కుడా ప్రధాన ప్రణాళికాధికారి అజిత్ రెడ్డి, ఉద్యానవన అధికారి ఆసిఫ్, పరిపాలనాధికారి మీర్జా అష్రఫ్, డివిజనల్ ఇంజనీర్ శ్రీకాంత్, సహాయ ఇంజనీర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువ మోర్చా హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధిగా బత్తుల సుమంత్ నియామకం: నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన సుమంత్

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)



భారతీయ జనతా యువ మోర్చా (బీజేవీ) హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధిగా బత్తుల సుమంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి, అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బాధ్యత తనకు రావడానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు పున్నం వేణు మరియు బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు అర్పించారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను కేవలం ఒక పదవిగా కాకుండా, పార్టీ కోసం మరింత అంకితభావంతో పనిచేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు సుమంత్ పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. యువతను పార్టీతో మరింత అనుసంధానం చేస్తూ, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ, రాబోయే రోజుల్లో బీజేపీ విజయానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని తెలిపారు.

## జయశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలి టీయూజేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ్మల శోభారాణి

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 05, 2026)



హన్మకొండ రాంనగర్‌లో గూడూరు జయశ్రీని బంధించిన ఆమె అత్త మీరాబాయిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ (టీయూజెఏసి) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ్మల శోభారాణి డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండలోని జయశ్రీని బంధించిన ఇంటి వద్ద ఆమె మాట్లాడారు. మీరాభాయి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇంట్లో బంధించి తాళం వేసి, జయశ్రీతో పాటు ఆమె మైనర్ కూతురు తేజస్వినిని మానసికంగా వేధించడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. రాంనగర్‌లోని జయశ్రీ పిల్లలకు రావాల్సిన ఆస్తులను ఆమె అత్త మీరాభాయ్ ఇచ్చే వరకు జయశ్రీ కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జయశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని, లేకుంటే జిల్లాలో శాంతియుత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార సమితి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సంగెం స్వరూప, సామాజిక కార్యకర్తలు తాటికొండ సద్గుణ, గరిగే సుమతి, సంగ సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# అలయా 118 హార్డ్ ఛాలెంజ్

## 118 రోజుల ఫిట్‌నెస్ ఛాలెంజ్‌కు సిద్ధమైన భామ

బాలీవుడ్ కథానాయిక అలయా ఎఫ్ ఫిట్‌నెస్‌కు ఇచ్చే ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక నియంత్రణను పెంచే ఫిట్‌నెస్ ఛాలెంజ్‌లను స్వీకరించడంలో ఆమె ముందుంటారు. తాజాగా ఈ యంగ్ బ్యూటీ 118 హార్డ్ ఫిట్‌నెస్ ఛాలెంజ్‌ను స్వీకరించి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. గతంలో పలుమార్లు 75 హార్డ్ ఛాలెంజ్‌ను పూర్తి చేసిన అలయా.. ఈసారి దానిని మరో మెట్టు పైకి తీసుకెళ్లారు. ఏడాదిలో మిగిలిన రోజులను లెక్కించుకుని 118 రోజుల పాటు



ఈ ఛాలెంజ్‌ను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ప్రతిరోజూ నిర్దేశించుకున్న ఐదు నియమాలను క్రమం తప్పకుండా పాటించడమే ఈ ఛాలెంజ్ లక్ష్యం. గత ఫిట్‌నెస్ ఛాలెంజ్‌ల ద్వారా తన జీవితంలో వచ్చిన మార్పులే మరింత కఠినమైన లక్ష్యాన్ని స్వీకరించేలా చేశాయని అలయా తెలిపారు. శరీరంతో పాటు మనసును కూడా సవాల్ చేసే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం ద్వారా తనను తాను మరింత మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో ఉన్నట్లు వెల్లడించారు. తొలిసారి ఈ ఛాలెంజ్‌ను చేపట్టినప్పుడు తన జీవితంలో అద్భుతమైన మార్పులు వచ్చాయని అలయా చెప్పారు. తన శరీరం, మనసు ఎంతవరకు సవాలును స్వీకరించగలవో తెలుసుకోవాలనే ఆసక్తితోనే మరోసారి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో 118 రోజుల ఛాలెంజ్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.



# సంప్రదాయ సొగసులో రష్మిక

## చీరకట్టులో ఆకట్టుకుంటున్న నేషనల్ క్రష్

ముద్దుగుమ్మ రష్మిక మందన్నా సంప్రదాయ చీరకట్టులో అందంగా మెరిసింది. గాఢమైన మెరూన్ రంగు చెక్స్ డిజైన్ చీరను ధరించిన ఆమె.. కాంట్రాస్ట్‌గా ఆరెంజ్ కలర్ డ్రేప్‌తో ఆకట్టుకుంది. ఆఫ్ వైట్ రంగు పఫ్ స్లీవ్స్ బ్లౌజ్‌తో తన లుక్‌ను మరింత స్టైలిష్‌గా మార్చుకుంది. సంప్రదాయ అందానికి ఆధునిక ఫ్యాషన్ టచ్ జోడించిన రష్మిక లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో ఆమె ఫొటోలు వైరల్‌గా మారుతున్నాయి.



# రెడ్ లుక్‌లో అమైరా అదుర్స్!

## జీబ్రా ప్రింట్ స్కర్ట్‌తో స్టైలిష్ లుక్

నటి అమైరా దస్తూర్ తన స్టైలిష్ లుక్‌తో మరోసారి సోషల్ మీడియాలో సందడి చేసింది. మోడ్రన్, చిక్ గ్లామర్‌కు అద్దం పట్టేలా ఆమె చేసిన తాజా ఫొటోషూట్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేయడంతో నెట్టింట వైరల్‌గా మారాయి.ఈ ఫొటోల్లో అమైరా దస్తూర్ వైబ్రెంట్ రెడ్ రంగు స్లీవ్‌లెస్ టాప్‌లో కనిపించింది. దీనికి కాంట్రాస్ట్‌గా బ్లాక్ అండ్ వైట్ జీబ్రా స్ట్రైప్ ప్రింట్‌తో కూడిన ఫ్లోయింగ్ స్కర్ట్‌ను జత చేసింది. రెండు విభిన్న రంగులు, డిజైన్ల కలయికతో ఆమె లుక్ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. సింపుల్‌గా కనిపిస్తూనే స్టైలిష్‌గా ఆకట్టుకునేలా అమైరా తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించింది. మోడ్రన్ అవుట్‌ఫిట్‌లో ఆత్మవిశ్వాసంతో పోజులిస్తూ ఫొటోలకు మరింత గ్లామర్ తీసుకొచ్చింది. ప్రస్తుతం అమైరా దస్తూర్ తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. అభిమానులు ఆమె స్టైల్‌ను ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు.

# క్రీమ్ లేస్‌లో వామికా మెరుపులు

## టైమ్‌లెస్ ఎలిగెన్స్‌తో ఆకట్టుకున్న భామ

బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినిమాల్లోనూ తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న నటి వామికా గబ్బి తాజాగా స్టైలిష్ ఫొటోషూట్‌తో సోషల్ మీడియాలో సందడి చేసింది. తన తాజా ఫొటోలను అభిమానులతో పంచుకోగా.. అవి నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఫొటోల్లో వామికా గబ్బి క్రీమ్ రంగు లేస్ డిజైన్ దుస్తుల్లో ఎంతో సొగసుగా కనిపించింది. సంప్రదాయ సౌందర్యం, ఆధునిక ఫ్యాషన్ కలగలిసిన ఈ లుక్‌లో ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సింపుల్ మేకప్, సహజమైన హెయిర్‌స్టైల్‌తో తన అందాన్ని మరింత హైలైట్ చేసింది. లగ్జరీ హోటల్‌లోని తెల్లటి బెడ్‌పై కూర్చొని వామికా ఇచ్చిన పోజులు ఫొటోలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ప్రశాంతమైన వాతావరణానికి తగినట్లుగా ఆమె లుక్ కూడా ఎంతో క్లాసీగా కనిపించింది. ఎలాంటి అతిశయోక్తి లేకుండా సింపుల్ స్టైలింగ్‌తోనే ఆకట్టుకునేలా కనిపించింది. వామికా గబ్బి ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే అభిమానులు, నెటిజన్లు పెద్ద సంఖ్యలో స్పందిస్తున్నారు. ఆమె సింప్లిసిటీ, స్టైల్, ఎలిగెన్స్‌ను ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం వామికా తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# బోల్డ్ లుక్‌లో శ్రుతిహాసన్

## స్టైలిష్ ఫొటోలతో సోషల్ మీడియాలో సందడి



ప్రముఖ నటి శ్రుతిహాసన్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. సినిమాలతో పాటు వ్యక్తిగత విషయాలు, ఫ్యాషన్, ఫొటోషూట్‌లకు సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఫొటోల్లో శ్రుతిహాసన్ స్టైలిష్, బోల్డ్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంది. విభిన్నమైన ఫ్యాషన్ స్టైల్‌తో ఫొటోలకు పోజులిచ్చిన ఆమె లుక్ అభిమానులను ఆకర్షిస్తోంది. తనదైన గ్లామరస్ స్టైల్‌తో శ్రుతిహాసన్ మరోసారి సోషల్ మీడియాలో సందడి చేసింది. ఫొటోలు షేర్ చేసిన కొద్దిసేపటికే అభిమానులు, నెటిజన్లు స్పందించడం ప్రారంభించారు. శ్రుతిహాసన్ అందం, స్టైలిష్ లుక్‌ను ప్రశంసిస్తూ పలువురు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.